## శ్రీ సాయిబాబా ఆలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు ఘన సన్మానం

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 10**

నాయుడుపేట పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ను శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ నిర్వాహకులు కోటూరు సాయిరామ్ ప్రసాద్ ఘనంగా సన్మానించారు.శ్రీ సాయిబాబా ఆలయంలో జరిగిన గురుపూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న నెలవల సుబ్రహ్మణ్యం కు ఆలయ కమిటీ నిర్వాహకులు కోటూరు సాయిరామ్ ప్రసాద్ శాలువాలు కప్పి, పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వేద పండితులు నెలవలసుబ్రహ్మణ్యం ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. నెలవల వెంట పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టిడిపి నాయకులు కరీంబాయి చెంచయ్య లు ఉన్నారు.



# పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## చిత్తూరు జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు

### జె.డి.మురళీకృష్ణ స్పష్టం

**చిత్తూరు పెన్ పవర్ జూలై 10**

చిత్తూరు జిల్లాలో యూరియా తగినంత నిల్వలు ఉన్నాయని, రైతు సోదరులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని రైతుసేవా కేంద్రాలలో 650 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 1000 మెట్రిక్ టన్నులు, గ్రోమోర్ సెంటర్లలో 100 మెట్రిక్ టన్నులు, మార్కెట్ గోడౌన్లో 1800 యూరియా అందుబాటులో ఉందన్నారు.జిల్లాలోని రైతులు ఎక్కువగా యూరియాను పశుగ్రాసం కోసం వాడుతున్నారని,అలా వాడకూడదని తెలిపారు.పంటలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను వాడుకోవాలని సూచించారు.యూరియా కొరత రాకుండా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి మండలాలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులను విక్రయించినా,కృత్రిమ కొరత సృష్టించిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నానో యూరియా 500 మిల్లీలు ఒక బస్తా యూరియాతో సమానమని, ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చునని అన్నారు.ఇది అన్ని ఎరువుల దుకాణాలలో లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి



**చిత్తూరు పెన్ పవర్, జులై 10**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యముపై జాగ్రత్త వహించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి సూచించారు.చిత్తూరు ప్రశాంత్ నగర్ పరిధిలోని ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లితండ్రులు మరియు -ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లితండ్రులతో ఆత్మీయ పలకరింపు, ముఖాముఖీ సంభాషణలు నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలు,మరుగుదొడ్ల శుభ్రత ,త్రాగునీరు, ప్రహరీ గోడ నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, పిల్లల వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతపై ఇతర అంశాలకు సంబంధించి పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులతో చర్చించి అవగాహన కల్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిజ్ఞ, సహపంక్తి భోజన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారులు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ పూజిత, డాక్టర్ నవీన్ తేజ్ రాయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లితండ్రులు,విద్యార్తు లు,పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా అన్న సమర్పణ కార్యక్రమం





**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 10**

శ్రీకాళహస్తి పట్టణం తేరు వీధిలోని దేవస్థాన బస్ షెల్టర్ నందు గురుపౌర్ణమికి సందర్భంగా జెడ్. పి.హెచ్ బాయ్స్ హైస్కూల్ 1994 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా ఈ అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని మిత్ర బృందం వారు తెలియజేసారు. మొదట శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యం హారతి సమర్పించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమికి జెడ్. పి. హెచ్. ఎస్ 1994 టెన్త్ బ్యాచ్ఆత్మీయ మిత్రులందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు.మహత్కర పుణ్య కార్యంగా భావించి ఎస్ఎస్సి 1994 మిత్ర బృందం అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

## పెళ్లకూరు మండలంలో మెగా పేరెంట్స్ 2.0 విజయవంతం

### - మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య గారు..



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 10**





రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు అనగా 10/7/2025 వ తేదీన పెళ్లకూరు మండలం నందు మెగా పేరెంట్స్ 2.0 మీటింగ్ నిర్వహించడం జరిగినది. మెగా పేరెంట్స్ మీటింగ్ కి విద్యార్థుల తల్లి/తండ్రులు/గార్డియన్ లు అటెండ్ అవ్వడం జరిగినది. ఈ మెగా పేరెంట్ మీటింగ్ ముందు నుంచి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్నధులు చేయడంలో సఫలత సాధించారు ఎంఈఓ శంకరయ్య గారు ఈ మంచి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సిఆర్పిలు , ఎంఆర్సి ఆఫీస్ స్టాఫ్ అందరూ కలిసి, సమిష్టిగా ఎప్పటికప్పుడు ఏం చేయాలో చర్చించుకుని, ముందుకు కదలడం ద్వారా కార్యక్రమం విజయవంతమైనదని ,మండల విద్యాశాఖ అధికారి శ్రీ మించిన శంకరయ్య గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఎం ఆర్ సి ఆఫీస్ స్టాఫ్ మరియు మీడియా మిత్రుల సహకారంతో ఇది సాధ్యమైనదని మండల విద్యాశాఖ అధికారి శ్రీమించల శంకరయ్య గారు తెలియజేశారు. ఈ పేరెంట్స్ మీటింగ్ నందు మొట్టమొదటగా పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించిన హోలీ స్టిక్ కార్డులు ఇవ్వడం జరిగినది. తరువాత ఆరోగ్య కార్డ్స్ ద్వారా పిల్లల ఆరోగ్య అభివృద్ధిని తెలియజేశారు ,అనంతరం విద్యార్థుల తల్లుల కోసం రంగుల పోటీలు, విద్యార్థుల తండ్రులకు టగ్ ఆఫ్ వార్ గేమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగ మండల ఎంపీపీ శ్రీ శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ బడి దేవాలయం లాంటిదని అలాంటి బడిలో విద్యార్థులు గురువులు చెప్పినట్టు నడుచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి ప్రిస్కిల్ల గారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ, శ్రద్ధ వహించి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు . తహసిల్దార్ శ్రీ హరి బాబు గారు మాట్లాడుతూ తల్లికి వందనం పేద విద్యార్థులకు ఓ మంచి వరము అని తెలియజేశారు. డ్రగ్స్ నిరోధకం పైన, సైబర్ నేరాల పైన , రక్షణ పొందడంలోనూ తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు గారు తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాల అభివృద్ధికి ఎస్ ఎఫ్ సి కమిటీ చైర్మన్ లు , పాఠశాల శ్రేయోభిలాషులు పాటుపడతానని తెలియజేశారు తదుపరి అనంతరం ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందివ్వడం ఇవ్వడం జరిగినది అని తెలియజేశారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల బహుమతులు ఇవ్వడంతో. కార్యక్రమం ముగిసింది అని ఎంఈఓ గారు తెలియజేశారు తెలియజేశారు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పాఠశాల చైర్మలు, మండల అధికారులు పాల్గొన్నారు.

### ఎల్ ఏ సాగరం ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్

## ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులు





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 10**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ మీట్ ను ఎల్ ఏ సాగరం ఉన్నత పాఠశాలలో గురువారం విజయవంతంగా నిర్వహించారు. మెగా పేరెంట్స్ మీట్ లో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనితో అటు విద్యార్థులు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయుల సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంచర్ల మీనా కుమారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నాయుడుపేట డివిజన్లో 689 మంది విద్యార్థులతో అతిపెద్ద పాఠశాలగా కొనసాగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయడం వల్ల ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో, ఎన్ ఎన్ ఎస్ ఫలితాల్లో, డ్రాయింగ్ పరీక్షల ఫలితాల్లో పట్టణంలో ఎల్ ఏ సాగరం ఉన్నత పాఠశాల అగ్రస్థానంలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం గత విద్యా సంవత్సరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మొక్కలను అందజేసి వాటిని నాటి ఫోటోలు తీయాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాణాల మునిరత్నం సూళ్లూరుపేట ఎ ఎస్ డబ్ల్యూ లక్ష్మీ రాజ్యం,ఉపాధ్యాయులు గడదాస్ వెంకటేశ్వర్లు,జి సుబ్రహ్మణ్యం, కె. రాఘవేంద్ర,రామ్మోహన్, జి. వెంకటేశ్వర్లు నాయుడు, గురువయ్య,బాల సుబ్రహ్మణ్యం, ఆనంద్,కే సుబ్రహ్మణ్యం,శైలజ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోగోలు మండల అభివృద్ధికి కృషి చేస్తా

### గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం.

### సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం -ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి.





**బోగోలు పెన్ పవర్ - జులై 10**

బోగోలు మండలం, కొండ బిట్రగుంట అభివృద్ధికి కృషి చేస్తానని గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని శిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ద్వారకా నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా శిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కావలి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టు పోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎద్దుల పందాల పోటీ ని ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ పాత బిట్టగుంటలో శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు చేస్తున్న బిజెపి నేత బ్రహ్మానందానికి అభినందనలు తెలిపారు.. పాత బిట్రగుంట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గౌరవరం నుంచి పాత బిట్రగుంటకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా శిరిడి సాయిబాబా



ఆలయానికి ఏ మౌలిక వసతులు కావలసిన అభివృద్ధి చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శేష సాయి మందిర వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు రావి విజయ్,గుడి కమిటీ సభ్యులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## బిరదవాడ ప్రాథమిక పాఠశాలలో మెగా పెరెంట్స్ డే కార్యక్రమం.

### పిల్లలు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ముందడుగు వేయండి.

### నెల్లూరు పార్లమెంటు తెదేపా పార్టీ మహిళా అధ్యక్షురాలు పనభాక భూలక్ష్మి.



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 10**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, విద్యాశాఖ మంత్రివర్యులు సూచనలు మేరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేటలోని 5వ డివిజన్ బిరదవాడ, శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ నిర్వహించి కార్యక్రమంలో భాగంగా జువ్వలపాలెం పంచాయతీ మాజీ ఎంపీటీసీ,నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి 5వ డివిజన్ ఇంచార్జ్,టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పనబాక భూలక్ష్మి సేవాసమితి ద్వారా విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ అందించడం జరిగింది.మేరీ సువర్ణ భర్త పామంజి వెంకటరమణయ్య జ్ఞాపకార్థంగా కొత్త బట్టలు పనబాక భూలక్ష్మి సేవా సమితికి ఇవ్వడం జరిగింది,ఆ బట్టలను ఈరోజు పనబాక భూలక్ష్మి సేవా సమితి ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో తమ బిడ్డలతో కలిసి భోజనాలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిరదవాడ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయురాలు సరస్వతి, శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, పాఠశాల ఇంచార్జ్ నిరూప, అంగన్వాడీ టీచర్స్ ప్రభావతి, సునీత,సౌమ్య, సిహెచ్ఓ దీపిక, ఆశా వర్కర్లు పద్మ,పనబాక గంగబాబు,పనబాక గంగాధరయ్య మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ మహిళా హాస్టల్ ను అకస్మిక తనిఖీ,కలుషిత ఆహారం గురించి విచారించిన 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి పెన్ పవర్ జులై 10 :**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్నంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న మహిళ జూనియర్ హాస్టల్ ను అకస్మికంగా తనిఖీలు చేసిన శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్. ఈమధ్య హాస్టల్లో కలుషిత ఆహార తినిన విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. హాస్టల్లోని స్టోర్ రూమ్, పరిసర ప్రాంతాలు, వంటశాలను పరిశీలించారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇలాంటి సంఘటనలో ముమ్ముందు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టల్లో వార్డెన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీ , కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# స్వయంభూ అర్ధనారీశ్వర స్వామిదేవాలయం, శ్రీకాళహస్తి దర్శించుకొన్న రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే చందన బ్రదర్స్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త చందన రమేష్ దంపతులు





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 10 :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి శ్రీ స్వయంభు అర్ధనారీశ్వర స్వామి వారి దేవాలయం కాళహస్తి ప్రముఖ చందన బ్రదర్స్ అధినేత రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే ప్రముఖ పారిశ్రామికవేత్త అయినటువంటి చందర్ రమేష్, వరలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవాంగ యువజన అధ్యక్షులు పులి రామచంద్ర స్వాగతం పలికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.అనంతరం శ్రీ మృత్యుంజయ సన్నిధానం వద్ద వేద పండితులు చేత స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.గురు పౌర్ణమి సందర్భంగా అనగా గురు వారం మా ఫ్యామిలీతో శ్రీకాళహస్తి వెళ్లియున్నాము.. మాకు పులి రామచంద్ర మా ఫ్యామిలీని సాదరంగా ఆహ్వానించి దగ్గర ఉండి శ్రీకాళహస్తీశ్వరుని మహా అద్భుతంగాదర్శనం చేయించడం జరిగినది మన దేవాంగ బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర కి : భార్య పులి మౌనిక ఎక్స్ కౌన్సిలర్ శ్రీకాళహస్తి మున్సిపాలిటీ. వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు . రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే చందనా బ్రదర్స్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త వారి కుటుంబ సభ్యులు ,చందన రమేష్ వరలక్ష్మి, చందన రమేష్ కుమారులు చందన నాగేశ్వరావు రాజమండ్రి వైఎస్ఆర్సిపి రూరల్ ఇంచార్జ్. మరియు కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించు కున్నారు.

## ఘనంగా మెగా పీటీఎం 2.0

### - మున్సిపల్ ఉర్దూ

### ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ సమావేశం




**గూడూరు,పెన్ పవర్ జూలై 10**
గూడూరు మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో "మెగా పీటీఎం 2.0" కార్యక్రమాన్ని సోమవారం రోజు వైభవంగా నిర్వహించారు. "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు" అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాఠశాల విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహీం పాల్గొని, పాఠశాల అభివృద్ధిపై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ %-- "ఈ పాఠశాల అభివృద్ధికి ఏ విధమైన సహాయ సహకారమైనా ప్రభుత్వం ద్వారా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. విద్యారంగం అభివృద్ధే సమాజ అభివృద్ధికి మూలస్థంభం", అని పేర్కొన్నారు. అదేవిధంగా,ఎం.ఈ.ఓ రవీంద్ర బాబు,షఫీ మౌలానా, మూర్తుజ,సద్దాం, బాబు, అలీ హుస్సేన్, ఖమరుల్ ఇస్లాం, ఇబ్రాహీం, కార్యక్రమానికి హాజరై, తల్లిదండ్రులకు పాఠశాల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కలీం, స్టాఫ్ జమీర్ మాట్లాడుతూ"ఈ పీటీఎం తల్లిదండ్రులకు విద్యా ప్రమాణాలపై స్పష్టతనిచ్చే దిశగా ముందడుగు" అని అభిప్రాయపడ్డారు.

## జె.వి.వి. ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థికి మెరిట్ స్కాలర్షిప్ పంపిణి




**కావలి పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్) జులై 10**
కావలి పట్టణములోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల నందు గల కావలి మండల భవిత సెంటర్ నందు ఎస్. ఎస్.స్సి.2025 ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగుడైన మనోహర్ అనే విద్యార్థికి కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యం. హరిప్రసాద్ చేతుల మీదగా మెరిట్ స్కాలర్షిప్ అందచేసి, భవిష్యత్ లో ఇదే విధంగా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్ వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరిశెట్టి మాధవరావు, పాఠశాల పి.డి శ్రీ. చిరంజీవి, కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ. జె.వి.వి.సభ్యులు యం.రమణయ్య, బి.శ్రీనివాసులు, శ్రీ. సుధాకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలి




**పలమనేరు పెన్ పవర్ జులై 10**
విద్యార్థులు ఒక లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి పనిచేయాలని మండల టీడీపీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పొన్నమాకులపల్లె ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువు కోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తల్లికి వందనం అందించినదని,ఇంకా జమకానివారు తిరిగి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి మల్లికార్జున విద్యాకమిటి చైర్మన్ గోపాలక్రిష్ణ,నారాయప్ప,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. నేషనల్ పబ్లిక్ స్కూల్ నందు గురుపూజోత్సవం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నేషనల్ పబ్లిక్ స్కూలు నందు కరెస్పాన్డెంట్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని ఆయన అన్నారు.అలాగే విద్యార్థులచే గురుపూజోత్సవం నిర్వహించారు.ఇందులో సీనియర్ పాత్రికేయులు మునిరత్నం మాట్లాడుతూ.. గురువులు దైవంతో సమానమని, గురువులు చూపిన మార్గంలోనే విద్యార్థులు నడవాలని ఆయన సూచించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు




**సీతారాంపురం పెన్ పవర్-జూలై 10**
సీతారాంపురం మండలంలో పలు గ్రామాలలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సీతారాంపురం లోని బాల త్రిపుర సుందరి ఆశ్రమంలో గురువారం ఉదయం సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ ఆశ్రమంలో ప్రతి ఏట ఇక్కడ గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుతారు. ఉదయం నుంచి భక్తులు విచ్చేసి స్వామివారికి అభిషేకాలు జరిపి తరువాత స్వామివారికి పూల అలంకరణతో అలంకరణ తీర్చిదిద్దారు తర్వాత విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగింది. తర్వాత భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గూడూరులో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్



**గూడూరు,పెన్ పవర్,జూలై 10**
రాష్ట్రవ్యాప్తంగా జూలై 8 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమం లో భాగంగా, గూడూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సీఐ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎస్సై గోపాల్ నేతృత్వంలో మహిళా ఏఎస్సైలు, కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందం పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లోని పాన్ షాపులు, టిఫిన్ సెంటర్లు, బడ్డి కొట్లపై తనిఖీలు చేపట్టింది. చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్న పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించి, చర్యలు తీసుకున్నారు. పలుచోట్ల జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 10 :**
శ్రీకాళహస్తి రూరల్ మండలం బివి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులు స్వచ్ఛంద సంస్థలు కృషిని అభినందించారు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలైన భవిపురం ఎల్లంపల్లి కొత్తూరు తదితర గ్రామాల్లో పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు, బాల కార్మికుల నిర్మూలన బాల్యవివాహాల నిర్మూలన కొరకు గత 15 సంవత్సరాలుగా శ్రీకాళహస్తి ప్రాంతాల్లో గ్రామీణ విద్యార్థుల కొరకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, తల్లిదండ్రుల సమావేశంలో ప్రగతి సంస్థ చేస్తున్న బాలల హక్కులు సంక్షేమం కొరకు తమ సంస్థ పాటుపడుతున్నదని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత ఉపాధ్యాయులు గ్రామస్తులు పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్స్ తక్షణమే చేపట్టాలి -ఎస్ఎఫ్ఐ

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 10 :**
ఇంటర్ ఫలితాలు విడుదలై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు డిగ్రీ అడ్మిషన్స్ చేపట్టలేదనీ, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలను గురువారం భగత్ రవి సందర్శించారు. గత ప్రభుత్వం విద్యా సంస్కరణల పేరిట నాలుగేళ్ల డిగ్రీని ప్రవేశపెట్టిందన్నారు. మేజర్, మైనర్ సబ్జక్టులంటూ విద్యార్థులను గందరగోళానికి గురి చేసిందని మండిపడ్డారు. ఇంటర్షిప్ లంటూ పరిశ్రమల్లో, కంపెనీల్లో లేబర్లుగా మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వానికేమీ తీసిపోనట్లు విద్యా విప్లవం పేరిట అదే విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు. డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం కాకుంటే విద్యార్థులు చేరిక చాలా తగ్గి పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డబుల్ మేజర్ కోర్సులను కొనసాగించాలనీ, ఇంటర్షిప్ తీసివేయాలనీ, ఆఫ్ లైన్ లో అడ్మిషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే వృత్తి నైపుణ్యతా కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. డేవిడ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే డయల్ యువర్ ఆర్టీసీ డియం

**కావలి పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 10**
శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ , కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు . ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు , సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు . గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు . కావున తమ డిపో పరిధిలోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవం

## - వైభవంగా సత్యనారాయణ వ్రతం

**తిరుపతి/పెన్ పవర్/జూలై 10**
వ్యాస పౌర్ణమి గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తిరుచానూరు సమీపం నందనవనం దత్తాత్రేయపురం లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం ఉదయం ఆలయ వ్యవస్థాపకులు ఆచార్య కందమూరు శేషయ్య ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా దత్తాత్రేయ స్వామికి శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దత్త పద్మ నిలయం ప్రారంభించి భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా



వ్యవస్థాపకులు శేషయ్య మాట్లాడుతూ ప్రతిరోజు పూజా కైంకర్యాలు, నవగ్రహ పూజలు, జపాలు నక్షత్ర శాంతి నిత్య హోమాలు, రుద్రాభిషేకం నామకరణం గృహప్రవేశం వివాహ ముహూర్తములు అన్నప్రాసన తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి గురువారం దత్తాత్రేయ స్వామికి అభిషేకములు శాస్త్రోక్తంగా జరుగుతాయి అన్నారు. కావున భక్తులు విరివిగా హాజరై పూజలో పాల్గొనాలని ఆయన కోరారు.

# కొండ బిట్రగుంటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు –సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉంది ఎమ్మెల్యే.





**బోగోలు పెన్ పవర్ – జులై 10**

కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందని, కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం ఎమ్మార్వో శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం,బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, టిడిపి నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి,రావి విజయ్ కుమార్, కోరిసిపాటి బసిరెడ్డి,మహేశ్వర్ రెడ్డి,అశోక్,యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ



**సీతారాంపురం పెన్ పవర్ ఢజూలై 10**

సీతారాంపురం పంచాయతీలోని కురవ వీధి నందు గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేశారు.మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంను మన ఎమ్మెల్యే శ్రీ కాకర్లా సురేష్ గారి పిలుపు మేరకు మన మండల నాయకులు చింతల శ్రీనివాసులు కప్ప ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమమును గ్రామ నాయకుల సమక్షం లో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తూ, సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన పథకాల గురించి వాళ్లకి తెలియజేసి వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం కురవ వీధి టిడిపి యువ నాయకుడు బండి రవి ఆధ్వర్యంలో. యువ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పసుపులేటి వికాస్ బాబు. పసుపులేటి కిరణ్ కుమార్. కమతం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో కూరగాయలతో దర్శనమిచ్చిన మరకధాంబిక దుర్గాదేవి





**కాణిపాకం/పెన్ పవర్/జూలై 10**

కాణిపాకం దేవస్థానం ప్రధాన దేవాలయము మరియు మణికంఠేశ్వర స్వామి ఆలయం నందు గురువారం ఆషాడపౌర్ణమిపురస్కరించుకుని శాకాంభరిజఅలంకరణలో మరగదాంభికా దేవి, దుర్గాదేవిజ అమ్మవార్లు దర్శనమిచ్చారు, మణికంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ప్రధాన దేవాలయం నందు ధ్వజస్తంభం, అర్థమండపం, అంతరాలయంలో కూరగాయలతో అలంకరణలు నిర్వహించారు, ఈ కూరగాయలను పలమనేరు, కర్ణాటక రాష్ట్రం వడ్డిపల్లి, కోలారు, ముల్బాగల్, బెంగళూరు, తమిళనాడు రాష్ట్రం హోసూరు, ప్రాంతంలోని మార్కెట్ యాజమాన్యం వారు ఉచితంగా 20 టన్నుల కూరగాయలను దాతలుగా ఆలయానికి అందజేశారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచుల కిషోర్ ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి పట్టణంలో శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాలు...

### శ్రీ శిరిడీ సాయిబాబా ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని...

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక అర్చనలు...

**చంద్రగిరి/పెన్ పవర్/జూలై 10:**

చంద్రగిరి పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు నేడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. బాబాను దర్శించుకుని, ఆలయ ప్రాంగణం నుంచి నిర్వహించిన ఊరేగింపులో ఆయన స్వయంగా పాల్గొని వాహనాన్ని మోశారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చక బృందం, కూటమి నాయకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు సాయినాధుని దర్శనం కల్పించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరుతోనూ, ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరుతోనూ ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.

**అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. గురుపౌర్ణమి ప్రాముఖ్యతపై ఎమ్మెల్యే నాని:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా జరుపుకుంటారని తెలిపారు. గురువులకే గురువు అయిన వ్యాస మహర్షి జన్మదినాన్ని యావత్ భారతదేశం గురుపౌర్ణమిగా వేడుకగా జరుపుకుంటుందని చెప్పారు. దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, శిరిడీ సాయినాధుడు, రాఘవేంద్ర స్వామిని గురుపౌర్ణమి రోజున ఆరాధిస్తే మంచి శుభ ఫలితాలు కలుగుతాయని వివరించారు. మతాలకు, ప్రాంతాలకు, కులాలకు అతీతంగా శిరిడీ సాయినాధుని సేవించడం వలన ఎంతో మానసిక ప్రశాంతత, కార్యసాధన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయినాధుని దర్శనం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. సాయినాధుని ఆశీస్సులతో చంద్రగిరి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని సాష్టాంగ నమస్కారం చేస్తూ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాని కూటమి నాయకులను, భక్తులను, పట్టణవాసులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

## మండలంలోని అన్ని పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు....




**సీతారాంపురం పెన్ పవర్ జులై-10**

సీతారాంపురం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగాయి. సీతారాంపురం పరిధిలోని ఆదర్శ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా జరిగింది విద్యార్థులకు చదువులతోపాటు నైతిక విలువలు కూడా చాలా అవసరమని ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాంపురం సర్పంచ్ కొడవకంటి భాగ్య కుమారి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెంగల శెట్టి వెంకటేశ్వర్లు మండల వైఎస్సార్సీపి నాయకులు పాలగిరి చిన్నల్లూర్ రాజు మాజీ జడ్పిటిసి సభ్యురాలు కలవల జ్యోతి మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య సోమనబోయిన రాజశేఖర్ మండల జనసేన నాయకులు గోగినేని కాశీరత్తయ్య పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నారిసెట్టి అల్లూరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు బిడ్డలు చదువు సంస్కార విషయంలో పెద్ద చాలెంజిగా మారింది అన్నారు తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలల చదివేసింది కు వేలాది రూపాయలకు ఖర్చుపెట్టి చేస్తున్నప్పటికీ వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాల్సింది ఉందన్నారు. తర్వాత నాయకులు మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు వాడికి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పిలుపుమేరకు జరుగుతుందని మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు తెలిపారు. చదువు కు పేదరికం అడ్డు కాదు అని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రావాలి వారి పిల్లలు చదువు క్రమశిక్షణ గురించి తెలుసుకోవాలి ఉపాధ్యాయులతో చర్చించాలి ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా పిల్లల చేత తల్లిదండ్రులకు ఒక మొక్కను అందజేయించారు ఈ మొక్కను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన అవసరం ఉందన్నారు అందుకు కారణం ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం లో సమతవ్యం లోపిస్తుందని దాన్ని పూడ్చేందుకు ప్రతి మనిషి ఒక మొక్క నాటాలని ఆ మొక్క అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సమీరారెడ్డి తెలిపారు.

## హౌసింగ్ ఈ.ఈ. గా బాధ్యతలు చేపట్టిన పి.వి నారాయణ

**కావలి పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 10**


కావలి డివిజన్ హౌసింగ్ ఈ.ఈ. గా పి.వి. నారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. తదుపరి ఈ.ఈ. గా బాధ్య తలు చేపట్టిన పి.వి.నారాయణ కావలి శాసనసభ్యులు దాగుమాటి వెంకట కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి ఈ. మరియు రూరల్ ఏ.ఈ. శ్రీనివాసులు హౌసింగ్ టౌన్ ఏ.ఈ నరేంద్ర .ఏ.ఈ. హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాగులవరం పి.ఎ.సి.ఎస్

### చైర్మన్ గా చిలకపాటి వెంకటేశ్వర్లు.

### ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసిన వెంకటేశ్వర్లు.



**బోగోలు పెన్ పవర్ – జులై 10**

బోగోలు మండలం నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా చిలకపాటి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు రైతులకు అందేలా కృషి చేస్తానని, రైతులకు వ్యవసాయ పరికరాలు విత్తనాలు ఎరువులు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోచిపాతల సంజయ్, సుబాని, నాగరాజు ,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం స్వామివారికి యు ఎస్ ఏ భక్తుడు స్వామివారికి బంగారు విభూతిపట్టి విరాళం



**కాణిపాకం/పెన్ పవర్/జూలై 10**

యూఎస్ఏ కి చెందిన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులుగురువారంస్వామివారికి రాళ్లతో కూడిన బంగారు విభూది పట్టి విరాళం ఈవో పెంచల్ కిషోర్ కి అందించాడు సుమారు బరువు 140. గ్రాములు, సుమారు విలువ 14,00,000/- రూపాయలు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి లోని శ్రీ సాయిబాబా మందిరాన్ని సందర్శించిన సోమిరెడ్డి.




**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 10**

గురుపూర్ణిమ సందర్భంగా వెంకటాచలం మండలం సర్వేపల్లిలోని శ్రీ సాయిబాబా మందిరాన్ని సందర్శించిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి. ఇస్కపాళెం నందకిషోర్ రెడ్డి, శ్రీనితారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబాను దర్శించుకున్న సోమిరెడ్డి కుటుంబ సభ్యులు. శ్రీ సాయినాథుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి. విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదానం చేసిన ఉభయకర్తలకు అభినందనలు తెలిపిన సోమిరెడ్డి.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అదుర్స్

## రుద్రకోటలోని జెడ్పి హైస్కూల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే.

## ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులు.









**కావలి పెన్ పవర్ - ( ఆర్సి ఇంచార్జ్) జులై 10**

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పిలుపు మేరకు జరుగుతుందని ఎమ్మెల్యే దాగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. అందులో భాగంగా గురువారం కావలి రూరల్ మండలం పరిధిలోని రుద్రకోట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదు అని,ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రావాలి.. వారి పిల్లల చదువు క్రమశిక్షణ గురించి తెలుసుకోవాలి. ఉపాధ్యాయులతో చర్చించాలి, ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలి అన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని తెలిపారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొని, వారి పిల్లల పురోగతిని తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. మా బిడ్డలు కష్టపడకూడదని నిరంతరం శ్రమిస్తూ ఉంటారన్నారు. పిల్లలు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి కస్టపడీ చదవాలని సూచించారు. 20 ఏళ్ళు చదువుకు కష్టపడితే ఆ తర్వాత 50 ఏళ్లు సుఖంగా ఉంటారని, ఎక్కడ శ్రమ ఉంటుందో అక్కడే విజయం ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. సెల్ఫీలుదిగి వారిని ఉత్సాహ పరిచారు. అదేవిధంగా తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ హరిచంద్ర ప్రసాద్, ఎంఈఓ బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాగంటి మురళి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యా బోధన

### దేశం నాయకులు డాక్టర్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, జులై 10**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రస్తుతం మెరుగైన విద్యా బోధన జరుగుతుందని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంసా చెప్పారు గురువారం నాడు పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం లో గల మండల ప్రాథమిక పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ శక్తుల వల్ల ప్రభుత్వ విద్యా బోధన చక్కగా సాగుతుందన్నారు ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా విద్యాబోధన జరుగుతుందనేది ముమ్మాటికి వాస్తవమని ఇమాంస స్పష్టం చేశారు అందువల్ల విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా విద్యను అభ్యసించే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ సుకన్య, వార్డ్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, భాష, నరసింహారావు, మస్తాన్, ఖాసీం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో సమస్యల పరిష్కారం

### – జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్– జూలై 10**

ఒక తటస్థ వ్యక్తి తన ప్రత్యేక వ్యక్తీకరణ, సంధాన నైపుణ్యాన్ని ఉపయోగించే నిర్మిత ప్రక్రియ, కక్ష దారులకు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వం అనేది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ.భారతి అన్నారు. మధ్యవర్తిత్వం మీద కక్ష దారులకు, సామాన్య ప్రజనికి అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం నిర్వహించిన వన్ కే రన్ ను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు ఏర్పాటుచేసిన మీడియేషన్ టూ నేషన్ అనే స్టాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 59 మంది మీడియేటర్ల నియామకం జరిగిందని వీరి ద్వారా వివిధ స్థాయిలో ఉన్న వ్యాజ్యాలు పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ అనంతరం ఒంగోలు పట్టణంలోని చర్చి సెంటర్లో న్యాయవాదులచే మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి. రాజ్యలక్ష్మి, ఏ.పూర్ణిమ, పి. లలిత జి.దీన, కే శైలజ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్. హేమలత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కరరావు, ఒంగోలు టౌన్ డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు ఉడతా రవికుమార్, సిరిగిరి సరళ, దేవకుమారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూడా తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### ఉదయం 8:30 నుంచి 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.

### కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు ప్రకటన.

**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 11వ తేదీ శుక్రవారం కూడా ఉదయం 8:30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్తలైన ఏర్పాటులో భాగంగా తాటిచెర్ల మోటు లోని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. అందువల్ల తాటిచెర్ల ,నాగిరెడ్డిపల్లి, హసనాపురం ,ముత్తరాసుపల్లె, దద్దవాడ, గుండ్రెడ్డి పల్లె, నారాయణ పల్లె, అలసందల పల్లె ,గోవింద పల్లె , పొట్టి పల్లె, కె అక్కపల్లె, వెంకటం పల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8:30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లుగా శ్రీనివాసులు తెలిపారు.



# రాజుపాలెం హై స్కూల్లో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

### ఇంగ్లీషు ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి,ఉర్దూ ఉపాధ్యాయురాలు షహనాజ్ పర్వీన్ లకు ఘన సన్మానంతో వీడ్కోలు





**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

కొమరోలు మండలం రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ బదిలీపై వెళుతున్న ప్రతాపరెడ్డి, షహనాజ్ పర్వీన్ లకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా కే ప్రతాపరెడ్డి ,ఉర్దూ ఉపాధ్యాయినిగా షేక్ షహనాజ్ పర్వీన్ పనిచేస్తూ పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అయితే ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ప్రతాపరెడ్డి, షహనాజ్ పర్వీన్ బదిలీపై వెళ్లవలసి వచ్చింది. వారిరువురి బదిలీలను పురస్కరించుకొని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా బదిలీపై వెళుతున్న ప్రతాపరెడ్డి ,షహనాజ్ పర్వీన్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ,వారు పాఠశాలలకు అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తో పాటు హిందీ ఉపాధ్యాయిని షేక్ మెహరున్నిసా, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సౌమిత్రి, శ్రీనివాస యాదవ్, విజయలక్ష్మి ,అరుణాదేవి, జ్యోతి, పరిమళ తదితరులు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులతో తమకు అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని ,ప్రేమానురాగాలను జ్ఞాపకం చేసుకుంటూ వారి సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ..ఇదే పాఠశాలలో 8 సంవత్సరాల పాటు పనిచేసి విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని భావించామని, అయితే ప్రభుత్వం 117 జీవో రద్దు చేయడంతో తమ పోస్టులు సర్ప్లస్ అయ్యాయని, దీనితో తప్పనిసరి పరిస్థితులలో పాఠశాల నుంచి బదిలీపై వెళ్ళవలసి వస్తున్నదని వివరిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,తోటి ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులతో, బాలబాలికలతో తమకున్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమకు అందించిన సహకారానికి, ప్రేమానురాగాలకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో పాఠశాల బోధనేతర సిబ్బంది అశోక్ ,భాస్కర్ రెడ్డి, బీబీ తో పాటు విద్యార్థినీ విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్‌కు 40 రోజులు జైలు శిక్ష

**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

రాచర్ల మండలంలో మద్యం తాగి లారీ నడిపిన లారీ డ్రైవర్ కు గురువారం గిద్దలూరు కోర్టు 40 రోజులు జైలు శిక్ష విధించింది. రూ. 10 వేలు జరిమానా తో పాటు ఆరు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తూ న్యాయమూర్తి భరత్ చంద్ర తీర్పు ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పొదిలిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జూలై 10**

పొదిలిలో గురువారం నాడు గురు పౌర్ణమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే భక్తులు షిరిడి బాబా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు ఈ సందర్భంగా పట్టణంలోని దర్శి రోడ్డులో గల షిరిడి బాబా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో తెలుగుదేశం నాయకులు పాల్గొని షిరిడి బాబాను సందర్శించుకున్నారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస, కామసాని రామిరెడ్డి, ఎస్ గౌస్ బాషా, షేక్ మస్తాన్, సుబ్బయ్య, భాష తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వాల గట్టి కృషి

### మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూలై 10**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం గట్టి కృషి చేస్తున్నాయని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు గురువారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులకు డిజిటల్ క్రాఫ్ సర్వే పట్ల శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వివిధ సూచనలు, సలహాలు అందించారు భారత ప్రభుత్వం డిజిటల్ క్రాఫ్ సర్వే చేసిన భూకమతాలకు తప్పనిసరిగా ఫోటోలు తీయాల్సిందిగా ఆయన సూచించారు సాగులో ఉన్న ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయాలని తహసిల్దార్ కృష్ణారెడ్డి కోరారు రెవిన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు సంయుక్తంగా పని చేసి, పంట నమోదు కార్యక్రమాన్ని నూరు శాతం పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు పంట నమోదు జరిగితేనే ప్రభుత్వ పరంగా ప్రయోజనాలు అందగలవని తాసిల్దార్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులు చేపట్టవలసిన వివిధ పనుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ సాజిదా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

### పట్టణానాన్ని సుందరంగా తీర్చి దిద్దుకుందాం -పట్టణ ప్రజలు కూడా సహకరించండి

### విశ్వభారతి స్కూల్ అక్రమ కట్టడం ఆపేయాలని ఆదేశం

**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యానికి అధిక పాధాన్యత ఇసున్నామని మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు తెలిపారు. ఆయన నిత్యం మున్సిపాలిట పారిధిలో వార్డులో పర్యటిస్తూ పారిశుధ్యం పనులను పర్యవేక్షిసున్నారు. ఆ వీధిలోని సమస్యలను ప్రజల ను అడిగి తెలుకొని వాటి పరిస్కారానికి కృషి చేస్తున్నారు. కాకుండా పారిశుధ్యం పై అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఇండ్ల నుండివచ్చే చెత్తను తడి-పొడి చెత్తగా వేరు వేరుగా చెత్త సేకరించే కార్మికులకు అందించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సైడు కాలువల్లో వేయవద్దని , అలవేయటం వలన మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుందని తెలుపుతున్నారు. ఈసందర్భంగా పారిశుధ్యం కార్మికులకు పలు సూచనలు చేస్తున్నారు గిద్దలూరు మున్సిపాలిటీ ని సుందరంగా తీర్చిదిద్దుకుందామని, ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. చెత్తను ఇండ్ల సమీపాల్లోని ఖాళీ స్థలంలో, సైడ్ కాలువల్లో వేయవద్దని , చెత్త సేకరించే కార్మికులకు మాత్రమే అందించాలన్నారు ఇదేసమయంలో పట్టణంలో ని విశ్వభారతి పాఠశాల యాజమాన్యం సైడ్ కాలువ పై నిర్మిస్తున్న కాట్టడాని గమనించిన కమీషనర్ కొద్దిసేపు ఆకట్టడాని పరిశీలించి ఆ నిర్మాణం పనులను వెంటనే ఆపివేయసలని ఆదేశించారు. విశ్వభారతి పాఠశాల యజమాన్యం గ్రామంలోని మురుగునీటి ని సాగిలేరుకు చేరవేసే పెద్ద సైడ్ కాలువను ఆక్రమించి కొత్త నిర్మాణాలు చేస్తున్నారనే ఆరోపణలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. కాకుండా బొంత పూర్ణచంద్రా రెడ్డి స్వయంగా మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేశారు కూడా. ఈ నేపథ్యంలో కమీషనర్ రమణ బాబు ఈ నిర్మాణాన్ని పరిశీలించారని తెలుస్తుంది. దాంతో ఆనిర్మాణాన్ని ఆపేయాలని కమీషనర్ ఆదేశించారని తెలుస్తుంది. అనంతరం ఆయన పలు వార్డుల్లో పర్యటించారు.



